సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పోడియం తొలగింపు

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ పోడియం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగించారు. బ్రిటిష్ కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని స్వస్తి పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు పోడియం తొలగించారు. ప్రజలకు నేరుగా సేవలందించే విధంగా వారికి కుర్చీలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారిని ఫ్రెండ్లీ వ్యవహరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కారించాలి : ఏఐటీయూసీ నేత యల్.వి.రమణ

విశాలాంధ్ర - నర్సీపట్నం : జిల్లాలో వైద్య విభాగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు ఎల్.వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నర్సీపట్నం ఏరియా వైద్య విభాగ ఒప్పంద కార్మికుల సంఘం అధ్వర్యంలో కార్మికులు 16రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కార్మికులు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే... బిల్లులు రాలేదని, అందుకే ఇవ్వలేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రేపటి నుంచి ఉద్యమం ఉధృతం చేస్తున్నామని అందులో భాగంగా ఈ నెల17నుంచి జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా కార్మిక శాఖ అధికారులకు,ప్రజా ప్రతినిధులకు సమ్మె నోటీస్ లు యిచ్చి సమ్మెకు వెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెదపూడి సత్యవతి, సోమేశ్వరరావు, పార్వతి, దుర్గా, లక్ష్మి, రాము, పద్మ, మల్లేశ్వరి, కమల, వర లక్ష్మి,లావణ్య, దేవి పాల్గొన్నారు.

ఫార్మా, సెజ్ కార్మికుల భద్రతకై సిపిఎం రక్షణ యాత్ర

విశాలాంధ్ర - పాయకరావుపేట : అనకాపల్లి జిల్లాలో వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత లేదని, ఏ కంపెనీలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో, డ్యూటీలకు వెళ్ళిన కార్మికులు క్షేమంగా ఇంటికి వస్తారో, రారో తెలియని ఆందోళన, అభద్రతా భావంతో కార్మికులున్నారని, ఫార్మా, సెజ్ కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాయకరావుపేట గ్రంథాలయం వద్ద బైక్ యాత్రను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. జగ్గునాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ జిల్లాలో గత 25 సంవత్సరాల్లో జరిగిన పారిశ్రామిక ప్రమాదాలలో ఆగష్టు 21న అచ్యుతాపురం వద్ద ఎషెన్షియా ఫార్మాలో ప్రమాదం అతి పెద్దదని తెలిపారు. ఎషెన్షియా ఫార్మా కంపెనీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం, ప్రభుత్వాల అలసత్వానికి 17 మంది కార్మికుల నిండు ప్రాణాలు కోల్పోయారని, మరో 38 మంది వరకు తీవ్రగాయాల పాలయ్యారని తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల వివిధ పరిశ్రమల్లో 120 ప్రమాదాలు జరిగి 140 మంది మరణిస్తే అనకాపల్లి జిల్లాలో 6 ఏళ్లలో 54 కంపెనీల్లో జరిగిన ప్రమాదాల్లో 62 మంది చనిపోయారని, 92 మంది తీవ్ర గాయాలతో క్షతగాత్రులయ్యారని అన్నారు. లెక్కకు రాని మరెన్నో మృతులు ఉన్నట్లు తెలిపారు. ఎస్ఇజెడ్‌లలో కంపెనీలు భూములు, నీరు, కరెంట్ వంటి అనేక మౌళిక వసతులు, రుణాలు వంటి అనేక రాయితీలు ప్రభుత్వాల నుండి ప్రజల సొమ్ముతో పొందుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీల వ్యాపారాల కోసం నిబంధనలను సరళతరం పేరుతో ఫ్యాక్టరీలను తనిఖీలు చేయకుండా అధి కారులపై ఆంక్షలు విధించడంతో ఈ ప్రమాదాలు మరింత పెరగడానికి ప్రధాన కారణ మైనట్లు ఆరోపించారు. 2016లో కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత తనిఖీల విధానాన్ని అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం జీ.వో 62 తీసుకొచ్చి రెగ్యులర్ తనిఖీలను అటకెక్కించారని విమర్శించారు. ఈ జీ.వోను వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. కంపెనీలపై వేధింపులు వద్దనే పేరుతో పాలకులే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, లేబర్ డిపార్టుమెంట్, ఫైర్, బాయిలర్ చెకింగ్ వ్యవస్థలు మొద్దునిద్రలో ఉన్నాయని, ప్రమాదకర ఫార్మా, కెమికల్ కంపెనీలలో తరచు తనిఖీలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కోట్లాది రూపాయలను లాభాలను ఆర్జిస్తూ కుబేరులౌతున్న మందుల కంపెనీల యాజమాన్యాలు నూతన టెక్నాలజీ వచ్చినా ఖర్చుకు వెనకాడి ప్రమాదాలను కొని తెస్తున్నారని, పరిశ్రమల్లో తరచు ప్రమాదాలు జరిగి అమాయక కార్మికులు బల్కెపోవడం, అనేక మంది కన్ను, కాళ్ళు, చేతులు పోయి క్షతగాత్రులౌతున్నారని, ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి చేయడం, తరువాత యాజమాన్యాల ఇష్టారాజ్యానికి వదిలేస్తున్నారని ఆరోపించారు. అనేక కంపెనీలలో భద్రతా ప్రమాణాలపై యాజ మాన్యాలు ఖర్చు తగ్గించుకోవడానికి నాసిరకం, కాలం చెల్లిన పరికరాలు, రియాక్టర్లు, పైపులు వాడడం, భవన నిర్మాణంలో డిజైన్ల లోపాలు అనేక నివేదికల్లో బయట పడ్డాయని తెలిపారు. అర్హత కలిగిన నైపుణ్యం గల కార్మికులతో పనులు చేయించకుండా తక్కువ జీతాలతో వలస కార్మికులతో పనిచేయించడం వంటి లోపాలే ప్రమాదాలు పెరగడానికి ఒక కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు తులసి పైడియ్యనాయుడు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : జాతీయ స్థాయిలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పూడిమడక గ్రామానికి చెందిన తన తనయుడు రాజాన తులసి పైడియ్యనాయుడు ఎంపికైనట్లు రాజాన వెంకటరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 16 విభాగంలో ఎంపికైన తులసి పైడియనాయుడు ఈ నెల 25 నుండి హర్యానాలో జాతీయ స్థాయిలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్న తులసి పైడియ్యనాయుడును కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఎన్టీపీసీ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - పరవాడ : విశాఖ ఉక్కునగరం సెక్టర్-2లో గల అంబేద్కర్ కళాక్షేత్రంలో ఈ నెల 15వ తేదీన జరిగిన నాలుగో రాష్ట్రస్థాయి కుడో ఛాంపియన్షిప్ పోటీల్లో ఎన్టీపీసీకి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో ఎన్టిపిసికి చెందిన టి. సుమశ్రీ, టి.భవ్యశ్రీ, గొర్లి వంశీ, చాందినిశ్రీ, అక్షిత్ వర్మ సునైనా, రిత్విక్, కె. ప్రహర్షిత, ఎం.కార్తీక్, కె వీక్షిత, డివి గౌతమ్, కె. పనింద్ర కుమార్, బి. మణికంత, ఎన్ లీల, ఎన్. గోపాల్, కుషాల్ లు బంగారు పథకాలు సాధించారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మహల్వారా, జనరల్ సెక్రెటరీ జాస్మిన్ మక్వాన ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు నవంబర్ నెలలో సూరత్ లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు కోచ్ గొర్లి పుష్పారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుడో ప్రెసిడెంట్ అల్లూరి శశిధర్, ట్రెజరర్ అల్లూరి అనురాధ, విశాఖపట్నం డైరెక్టర్ ఎం తులసి రావు, కోచ్ గొర్లి పుష్పారావు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మాల ధారణ దీక్ష ముగింపు పూజలు

విశాలాంధ్ర - అనకాపల్లి : స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ వినాయక స్వామి గుడి వద్ద వినాయక నవరాత్రి మహోత్సవ పురస్కరించుకొని ఆచరించిన మాలధారణ ముగింపు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం లక్ష్మీ గణపతి దేవాలయంలో వినాయక నవరాత్రులు ముగింపు సందర్భంగా లక్ష్మీ గణపతి ఆలయం లో వినాయక చవితి నుండి నేటి వరకు తొమ్మిది నవరాత్రులు అత్యంత నిష్ఠతో నవరాత్రులు పూజలు నిర్వహించారు.

పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : వినాయక చవితి పుష్కరించుకొని మండలంలోని ఎస్. నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన గ్రామీణ ప్రీమియం లీగ్ 7 టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు బహుమతులు పంపిణీ చేశారు. గత వారం రోజుల నుంచి మ్యాచ్ లు జరుగుతున్నాయి. ఈ టోర్నమెంట్ కి మొదటి బహుమతి టిడిపి నాయకులు గూటూరు శ్రీనివాసరావు, ద్వితీయ బహుమతి గంగిరెడ్డి నాని, తృతీయ బహుమతి మహారాజ్ అందజేశారు. విద్యతో పాటు మానసిక ఆరోగ్య వికాసం కొరకు క్రీడలు ఎంతో అవసరమని, యువకులు చరవాణి వదిలి స్వచ్ఛమైన వాతావరణంలో క్రీడలు ఆడాలని క్రీడాకారులను ఉద్దేశించి గూటూరు శ్రీనివాసరావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి, మంచాల గోపి, నిర్వాహకులు రిషి , రమణ, విజయ్, బాలు, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి యోగ పోటీలకు చోడవరం విద్యార్థులు

అభినందించిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు

విశాలాంధ్ర - చోడవరం : విశాఖ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమిలిలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో చోడవరం పతంజలి శిక్షణ కేంద్రం విద్యా ర్థులు ఎంపికయ్యారు అని యోగ గురువు పుల్లేటి సతీష్ సోమవారం మీడియాకు తెలిపారు. పతంజలి యోగ శిక్షణ కేంద్రం లో యోగ విద్యను అభ్యసిస్తున్న గొంతిన లయ వర్ధన్ రెండవ స్థానం, పొట్నూరు పవన్ కుమార్ నాలుగో స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులను చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు అభినందించారు. అలాగే వచ్చేనెల అక్టోబర్ 25, 26, 27 తేదీల్లో హిమాచల్ ప్రదేశ్ లో జరగబోయే జాతీయస్థాయి యోగా పోటీల్లో కూడా విజయం సాధించి చోడవరానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. విజేతలను యోగా కేంద్రం చైర్మన్ పసుమర్తి, అశోక్, డాక్టర్ రేపాక బంగారు కృష్ణ, సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి రాంబాబు. ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, యోగ టీచర్స్ బోగవిల్లి గణేష్, కొట్టాపు హరి కిరణ్, యోగా కేంద్రం సభ్యులు మరియు చోడవరం ప్రజలు ప్రముఖులు అభినందించారు.

ఎస్ఈజడ్‌లకు భూ కేటాయింపులు వ్యతిరేకించాలి : సీపీఎం

విశాలాంధ్ర - కె.కోటపాడు : వ్యవసాయానికి యోగ్యమైన భూముల్లో పరిశ్రమలు పెట్టడాన్ని రైతులు వ్యతిరేకించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి రొంగలి ముత్యాలు నాయుడు డిమాండ్ చేసారు. సోమవారం ఈ మండలం ఆర్లి, చింతపాలెం గరుగుబిల్లి ప్రాంతాల్లో ఎస్ ఈ జెడ్ లకు భూ, కేటాయింపు ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించి గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఈజెడ్ నిర్మాణానికి కావలసిన 1012, ఎకరాలు, భూమి, ఆర్లి, చింతపాలెం గరుగుబిల్లి రెవిన్యూ పరిధిలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి ఎస్ఈజెడ్‌లకు కేటాయింపులకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. 602 మంది రైతుల నుండి 700 ఎకరాలు డిఫారం మెట్టు భూములు, అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ (గ్రీన్ బెల్ట్)కు మొక్కల పెంపకం కోసం కేటాయించిన 300 ఎకరాలు,మొత్తం కలిపి 1000 ఎకరాలు పైగా ఎస్ ఈ జడ్ కోసం కేటాయిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తెలిపారని అన్నారు. గతంలో అచ్యుతాపురంలో 12,500 ఎకరాలు, పరవాడలో 2,500 ఎకారాలుభూములు ఎస్ఈజడ్‌లకు కేటాయింపులు జరిగాయని అక్కడ పూర్తి స్థాయిలో కంపెనీలు నిర్మాణం జరగ లేదన్నారు కొద్దిపాటి భూముల్లో, నిర్మాణం జరిగిన కంపినిలు కూడా విదేశాల్లో నిషేదించిన కంపెనీలను ప్రమాద కరమైన కంపెనీలను అక్కడకు తీసుకు వచ్చి నిర్మాణాలు చేసారని తెలిపారు. దీని వలన అప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోటపాడు దేవరాపల్లి చీడికాడ మాడుగుల రావికమతం రోలుగుంట నర్సీపట్నం వరకు ప్రజలు సెఫ్ జోన్‌లో పోల్యూషన్ ప్రబావం లేకుండా ప్రసాంతంగా బ్రతుకు తున్నారని ఇప్పుడు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మించి విషం చిమ్మే కంపినిలు తీసుకు వచ్చి ప్రజలు ప్రాణాలను పచ్చటి పంట పొలాలను నాశనం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. భూములు కేటాయింపు జరిగిన ప్పుడే ఏ కంపినీలు పెడాతారో ముందుగా రైతులకు తెలియ జేయాలని కోరారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, తాను ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెర వేర్చేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు ఎమ్మెల్యే బండారు చెబుతున్నారని మరి జిల్లాలోని మూత పడ్డ షుగర్ ఫ్యాక్టరిలు తెరి పిస్తామని గోవాడ షుగర్ ఫ్యాక్టరిని ఆదుని కరిస్తామని కూడా సిఎం రమేష్ మాట ఇచ్చారని, తక్షణమే వాటిని తెరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని మాడుగుల నియోజకవర్గంలో అత్యధిక రిజర్వేయర్లు ఉన్నాయని అత్యదిక భూములు వ్యసాయానికి యోగ్యమైన భూములని, అభూముల్లో పరిశ్రమలు పెట్టె కన్నా వ్యవసా యానికి అనుభంద మైన వాటిని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్య దర్శి ఇ.నాయుడు బాబు రైతు సంఘం మండల కార్యదర్శి వి.సూర్య నారాయణ వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి జి.ప్రసాద్ వెంకటేష్ రైతులు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - నక్కపల్లి : మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా మండలంలో నక్కపల్లి బొదిగల్లం అప్పల పాయకరావుపేట పెదదొడ్డిగోళ్ళు రామకృష్ణాపురం చినబొదుగల్లం తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నక్కపల్లి జాతీయ రహదారి పై ర్యాలీ నిర్వహించి నక్కపల్లిలో బొదిగల్లం వెళ్లే జంక్షన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ, టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

125 లీటర్ల నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పెంటకోట గ్రామ సమీపంలో 125 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అప్పన్న తెలిపారు. మండలంలోని గోపాలపట్నం గ్రామానికి చెందిన వాడబోయిన కొండ అబ్బాయి, మరో బాలుడు ఐదు డబ్బాల్లో 125 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కొండ అబ్బాయిని యలమంచిలి కోర్టుకి, బాలుడుని జువనల్ కోర్టుకి తరలించినట్లు సిఐ అప్పన్న తెలిపారు.

గణపతికి 21 రకాల ప్రసాదాలతో మొక్కులు తీర్చిన మహిళలు

విశాలాంధ్ర - నక్కపల్లి : గణపతి నవరాత్రులు లో భాగంగా నక్కపల్లి లో స్థానిక అద్దాల వీధి లో కొలువైన వినాయక స్వామి కి మహిళలు 21 రకముల ప్రసాదాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ర్యాలీగా ప్రసాదాలు తో మండపం వద్దకు చేరుకొని స్వామి కి సమర్పించారు. అనంతరంవేద వం డితులు వందు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భారీగా మహిళలు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

ఎంపీపీ నిధులతో మంచినీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో కొంగ సింగి గ్రామంలో ఎస్సీ కాలనీ కమ్యూనిటీ భవనం సమీపంలో ఎంపీపీ నిధులతో మంచినీటి బోరు నిర్మాణపు ప్రారంభించడం జరిగిందని ఎంపీపీ గజ్జలపు మణికుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కాలనీలో మంచీనీటికి ఆ ప్రాంత ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి తీసుకు రావడంతో ఈ మంచి నీటి బోరు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆమె తెలియజేశారు. దీంతో ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య పూర్తిగా తొలగిపోయినట్లేనని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొంగ సింగి సూపర్ సర్పంచ్ వరహాల బాబు, కసవరాజు సత్యనారాయణ, శేషగిరి, రమణ, సాయి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల కేంద్రమైన ఎస్. రాయవరంలో శివాలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న సమారాధన ఏర్పాటు చేయ డంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం లడ్డూ ప్రసాదం పాట నిర్వహించారు. వినాయకుడు అనువు ఊరేగింపు నిర్వహించారు.

ఫార్మా, సెజ్ కార్మికుల భద్రతకై సీపీఎం రక్షణ యాత్ర జయప్రదం చేయండి

రక్షణ యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - చోడవరం : ఫార్మా, సెజ్‌లలో కార్మికులకు భద్రత కల్పించాలనే డిమాండ్ తో సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల భద్రతపై రక్షణ యాత్ర సోమవారం ప్రారంభించారు. రక్షణ యాత్ర ఈ నెల 20 వరకు జరుగుతుందన్నారు. ఈ యాత్ర జయప్రదం చేయాలని సి.పి.ఎం చోడవరం కమిటీ యాత్ర గోడ పత్రికను సోమవారం చోడవరం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వి.వి. శ్రీనివాసరావు, ఎస్.వి నాయుడులు మాట్లాడుతూ ప్రభుత్వ, యాజమాన్యాల నిర్లక్ష్యం తో ఇటీవల అచ్యుతాపురం ఎషెన్షియ ఫార్మా కంపెనీ ప్రమాదం లో 17 మంది కార్మికులు మరణించి, 40 మంది వరకు క్షత గాత్రులు అయ్యారన్నారు. ఈ నేపద్యంలో జిల్లాలో వివిధ పరిశ్రమలల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, దీనికోసం ప్రభుత్వాలు, యాజమాన్యాలు పటిష్ట చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తో ఈ రక్షణ యాత్ర జరుగుతోందని, కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గూనూరు వరలక్ష్మి, ఆర్.బుచ్చిరాజమ్మ, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధనతోనే మనిషికి సంతృప్తి : ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు

విశాలాంధ్ర - చోడవరం : అన్నసమారాధన తోనే మనిషికి సంతృప్తి కలుగుతుంది అని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. చోడవరంలోని బానయ్య కోనేరు వద్ద గణపతి నవరాత్రులు సందర్భంగా సోమవారం నాడు నిర్వహించిన భారీ అన్న సమారాధనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అన్న సమారాధనలో ప్రజలకు స్వయంగా వడ్డన చేసి, తనకు ఎంతగానో తృప్తిని ఇచ్చింది అని ఎమ్మెల్యే రాజు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు సుమారు 2000 లకు పైగా గణపతి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, మాజీ ఎం.పి.పి. గూనూరు పెదబాబు, పదవ వార్డు మెంబర్ నేమాల ధనలక్ష్మి హరి, మారిశెట్టి విద్యాసాగర్, ఎంపీటీసీ నాయుడు, యూత్ నాయకులు సకురు కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసి అప్పలరాజు మరియు బానయ్య కోనేరు ప్రజలు పాల్గొన్నారు.

రక్తదానం శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ సీ.ఎం రమేష్

విశాలాంధ్ర - అనకాపల్లి : అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా వడ్డాది గ్రామంలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్, యూత్ ఫెస్టివల్ నిర్వహించనున్న నేప థ్యంలో పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ స్వగృహంలో పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ. యువతరంలో ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలన్నారు.సంస్థ సభ్యులతో వారు గతంలో నిర్వహించిన సేవా కార్యక్రమలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఉత్తరాంధ్ర లోనే అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించే వి.వినోద్ బాలు గారిని ప్రత్యేకంగా అభినందించారు ఇప్పటివరకు 999 శిబిరాలు నిర్వహించడం అనేది సాధారణ విషయం కాదు అని వారి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. వడ్డదిలో నిర్వహించే రక్తదాన శిబిరంతో వెయ్యి శిబిరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ముందుగా అభినందనలు తెలియజేసి రానున్న రోజుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి , అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సంస్థ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట : మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు (మిలాద్ఉన్నబీ) పర్వదినాన్ని సోమవారం మండలంలోని కశింకోట నూరి మసీదు,అబ్దుల్ అజిషా ఖాదరి దర్గాలో,బయ్యవరం అన్సర్ మదిని ఔలియా దర్గాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మిలాద్ ఉన్నబీ పండుగను పురస్కరించుకుని కశింకోట, బయ్యవరం గ్రామంలో ముస్లిం కుటుంబ సభ్యులు ర్యాలీ చేపట్టారు.నారే తక్బీర్.. అల్లా హెూ అక్బర్.. అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ మత పరమైన జెండాలను చేతబూని భారీ ర్యాలీగా ముందుకు కదిలారు. మిలాద్ఉన్నబీ ప్రధాన ర్యాలీని ముస్లిం మత పెద్దలు అనకాపల్లి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్. కె. బాబర్,అబ్దుల్ కలాం ఆజాద్, మౌలానా నసీం ,మక్బూల్ , మౌలానా జాఫర్,ఎస్ కే బుఖారి, సయ్యద్ సలీం , సయ్యద్ తాజుద్దీన్ , అబ్దుల్ మజీద్ , నూర్ న బి , సయ్యద్ రహమతుల్లా , ఎస్ఎంఎస్ అలీ , ఎంఎ రబ్బాని తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ ప్రేమే పరమార్థమని ద్వేషం అసూయ అనే పదాలకు తావు ఇవ్వకుండా ప్రపంచ శాంతిని కోరుతూ మనమంతా జీవన ప్రయాణం సాగించాలని ప్రవక్త చెప్పిన మాటలు మనకు శిరోధార్యం కావాలని అన్నారు. ప్రేమించే వారిని మనం ప్రేమించడం కాదు మనల్ని ద్వేషించే వారిని కూడా ప్రేమించడమే గొప్పతనమని మహమ్మద్ చెప్పిన మాటలు మనం పాటించాలని అన్నారు. యువకులు మహమ్మద్ ప్రవక్త సందేశాలతో ప్రతి అడుగు వేయాలని అన్నారు.

ఆవ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని గోపాలపట్నం శివారు పెద్దిపాలెం వద్ద ఆవ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సీఐ అప్పన్న తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ టీ.త్రినాథ్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మృతదేహం గుర్తుపట్టేందుకు వీలు లేకుండా ఉందని, వయస్సు 45 సంవత్సరాలు కలిగి ఉండి, నలుపు రంగు ప్యాంటు, సిమెంటు రంగు చొక్కా ధరించి ఉన్నాడని, మృతదేహం ఉబ్బిపోయి ఉందని తెలిపారు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అప్పన్న తెలిపారు.

కృష్ణా దేవిపేట ఎస్ఐ దివ్యకు వైసీపీ నేతలు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టి.దివ్యను ఎంపీపీ గజ్జలపు మణికుమారి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జలపు మణికుమారి మాట్లాడుతూ కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్కు మహిళ ఎస్సై రావడం ఇదే ప్రపోధమని ఇప్పటివరకు అనేకమంది మహిళ ఎస్సైలు రాలేదన్నారు మొదటిసారిగా మహిళ ఎస్సైను అధికారులు నియమించడం వల్ల మహిళా ఎస్సైలు స్టేషన్లో అధికారులకు రావడం వల్ల మహిళలు సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పరవాడ కపిలేశ్వర రావు, సుర్ల అన్వేష్ నాయుడు, సూపర్ ఎంపీటీసీ నాని సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

ఎంపీ సీఎం రమేష్‌కు వినతి

విశాలాంధ్ర - అనకాపల్లి : జిల్లాలో 8 ప్రభుత్వ వైద్య విభాగంలో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని సోమవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లాప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే... బిల్లులు రాలేదని, అందుకే ఇవ్వలేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఈ నెల 30నుండి సమ్మె వెళ్ళితునట్లు తెలిపారు కార్యక్రమం లో కిరణ్, సుధీర్, వడ్డాది ఈశ్వరరావు, వినోద్ కుమార్, విజయ్, వరలక్ష్మి, పాల్గొన్నారు.